క్లుప్తంగా

అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

భవానీపురం(విజయవాడపశ్చిమ)/అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): విజయవాడ అర్బన్ ప్రాంతాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో కార్యకర్త, సహాయకురాలి పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ విజయవాడ అర్బన్ అధికారిణి డీ జ్యోత్స్న ఒక ప్రకటనలో కోరారు. పశ్చిమ నియోజకవర్గంలోని మహంతిపురం అంగన్‌వాడీ సెంటర్‌లో కార్యకర్త(ఓసీ/53వ డివిజన్), సింగ్ నగర్ – 05 (ఎస్సీ/58వ డివిజన్), సింగ్‌నగర్ – 12(బీసీ/బి/58వ డివిజన్), కొత్తపేట – 6(ఓసీ/48వ డివిజన్), బాప్టిస్ట్‌పాలెం – 1(ఎస్సీ/35వ డివిజన్), పెజ్జోనిపేట – 3 (ఎస్సీ/35వ డివిజన్), కొత్త రాజరాజేశ్వరిపేట – 6(ఓసీ/57వ డివిజన్), ప్రకాష్‌నగర్ – 9 (ఓసీ/58వ డివిజన్), మారుతీనగర్ (ఓసీ/ 26వ డివిజన్) అంగన్‌వాడీ కేంద్రాల్లో సహాయకురాళ్ల ఉద్యోగాలను భర్తీ చేసేందుకు దరఖాస్తులను కోరుతున్నామన్నారు. ఈ నెల 14వ తేదీలోగా ఉమాశంకర్ నగర్ 1వ లైన్, ఎస్ఎస్ఆర్ అకాడ మీ, కానూరులోని సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం కార్యాలయంలో దరఖాస్తులను వ్యక్తిగతంగా అందజేయాలన్నారు. వివరాలకు 9440814595 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

పంచాయతీరాజ్‌లో డివిజన్లు ఏర్పాటు చేయాలి

నున్న(విజయవాడరూరల్): రాష్ట్రంలో రెవెన్యూ శాఖ మాదిరిగా పంచాయతీరాజ్ డివిజన్లను ఏర్పాటు చేయాలని ఏపీ కలెక్టర్ (పంచాయతీవింగ్) మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రకాష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నున్న గ్రామంలో రాష్ట్ర పీఆర్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ జిల్లాల విభజన జరిగిన నేపథ్యంలో రెవెన్యూకు సంబంధించి 76 డివిజన్లు ఉండగా, పీఆర్‌కు కేవలం 42 డివిజనల్ పంచాయతీ కార్యాలయాలు మాత్రమే ఉన్నాయన్నారు. డివిజన్లు పెంచాలని అసోసియేట్ ప్రెసిడెంట్ సీతారామయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ కోరారు.రాష్ట్ర గ్రామ సచివాలయాల అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీటీవీ రమణ, స్టేట్ ట్రెజరర్ ప్రభురెడ్డి, పలు జిల్లాలకు చెందిన అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మున్సిపల్ మహిళా కార్మికులకు భద్రత కల్పించాలి

కృష్ణలంక(విజయవాడతూర్పు): మున్సిపల్ రంగంలో పని చేస్తున్న శ్రామిక మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు నిరోధించి భద్రత కల్పించాలని శ్రామిక మహిళా సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ కె.ధనలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విజయవాడ గవర్నర్‌పేటలోని బాలోత్సవ్ భవన్‌లో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ రంగంలోని శ్రామిక మహిళల రాష్ట్ర సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ధనలక్ష్మి మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వ పాలనలో మహిళలపై లైంగిక వేధింపులు నిత్యకృత్యంగా మారాయన్నారు. మున్సిపల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్. ఇందిర, ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు తదితరులు ప్రసంగించారు. వివిధ జిల్లాల నాయకులు తిరుపతమ్మ, సుజాత, మరియమ్మ, శ్రీవల్లి పాల్గొన్నారు.

చీటింగ్ కేసులో నిందితుడి అరెస్ట్

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): హోల్‌సేల్ వ్యాపారాల డిస్ట్రిబ్యూషన్లు ఇప్పిస్తానని నమ్మించి కోట్లలో వసూలు చేసిన కేసులో నిందితుడిని కొత్తపేట పోలీసులు శనివారం అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిట్టినగర్ పురుషోత్తం వీధికి చెందిన జల్లపిల్లి రామ్‌గోపాల్(25) వన్‌టౌన్‌లోని పలువురికి హోల్‌సేల్ డిస్ట్రిబ్యూషన్లు ఇప్పిస్తానని నమ్మించి భారీగా డబ్బులు వసులు చేశాడు. బాధితులకు డిస్ట్రిబ్యూషన్లు రాకపోవడంతో వారు తమ డబ్బులు తిరిగి ఇచ్చేయాలని రామ్‌గోపాల్‌ను కోరారు. అయితే రామ్‌గోపాల్ వారికి సరైన సమాధానం చెప్పకపోవడంతో గత నెల 23న పలువురు బాధితులు కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. వన్‌టౌన్‌కు చెందిన పలువురి నుంచి సుమారు రూ.2.30 కోట్ల మేర టోకరా వేసినట్లు పోలీసుల విచారణలో గుర్తించారు. నిందితుడిని శనివారం అరెస్టు చేసి కో ర్టులో హాజరుపర్చి, రిమాండ్‌కు తరలించారు.

అత్తింటి వేధింపులపై కేసు నమోదు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): వివాహితను వేధింపులకు గురి చేస్తున్న అత్తింటి వారిపై కొత్తపేట పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జక్కంపూడి వైఎస్సార్ కాలనీకి చెందిన శివరాత్రి రమ్యకు 2017లో వాగు సెంటర్‌కు చెందిన నాగరాజుకు కట్నంగా రూ.50 వేలు ఇచ్చి పెద్దలు వివాహం జరిపించారు. నాగరాజు మట్టి పని చేస్తుంటాడు. కొంత కాలంగా నాగరాజు భార్యను వేధింపులకు గురి చేయడమే కాకుండా పుట్టింటికి వెళ్లి డబ్బులు తీసుకురమ్మని హింసించసాగాడు. దీనికి అత్త కూడా వత్తాసు పలకడంతో ఐదు నెలల కిందట రమ్య ఇద్దరు పిల్లలను తీసుకుని పుట్టింటికి వెళ్లిపోయింది. పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

పాత ఈవో అక్రమాలపై విచారణ

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో గతంలో పని చేసిన కార్యనిర్వహణాధికారిణి హేమలతాదేవిపై వచ్చిన ఆరోపణలపై అధికారులు శనివారం విచారించారు. దేవదాయ ధర్మదాయ శాఖ రీజనల్ జాయింట్ కమిషనర్ సురేష్‌బాబు, డెప్యూటీ కమిషనర్ విజయరాజు సిబ్బంది ఇచ్చిన వివరాలను నమోదు చేసుకున్నారు. ఆదివారం విచారణ కొనసాగనుందని అధికారులు తెలిపారు. జీతభత్యాలు పెంచుతానని అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, అర్చకుల దగ్గర నగదు తీసుకున్నారని సిబ్బంది ఆరోపించారు. ప్రస్తుతం ఆమె బదిలీపై వెళ్లిపోయారని, తమ పరిస్థితి అగమ్య గోచారంగా మారిందని విలేకర్ల సమావేశంలో ఆందోళన వ్యక్తం చేశారు.


నివాళులర్పిస్తున్న వక్ఫ్ బోర్డు చైర్మన్ గౌస్‌మొహిద్దీన్


పాత ఆర్ఆర్‌పేటలో నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ చలపతిరావు


కార్పొరేటర్ రత్నకుమారి ఆధ్వర్యంలో..


చీరలు పంపిణీ చేస్తున్న మైలవరపు కృష్ణ

మరుపురాని మహానేత వైఎస్సార్

వాడవాడలా ఘనంగా వైఎస్సార్ జయంతి

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): మరుపురాని మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్ సీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఆయన ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు చిరస్మరణీయమని కొనియాడారు. వైఎస్సార్ 74వ జయంతి వేడుకలను పశ్చిమ నియోజకవర్గ వ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు. వాడ వాడలా నిర్వహించిన వేడుకలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెలంపల్లి పాల్గొని వైఎస్సార్ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. భవానీపురంలోని జిల్లా వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మహానేత విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మేయర్ రాయన భాగ్యలక్ష్మి, పార్టీ నేతలతో కలిసి కేకు కట్ చేశారు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి ట్రేడ్ మార్క్ వైఎస్సార్ అని కొనియాడారు. వైఎస్సార్ తనయుడు సీఎం వైఎస్ జగన్ ఆయన ఆశయాలను కొనసాగిస్తున్నారన్నారు. వెలంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలువురికి ఆర్థిక సాయం అందజేశారు. ఫౌండేషన్ అధ్యక్షురాలు వెలంపల్లి సాయి అశ్విత చేతుల మీదుగా ఆర్థిక సాయం అందజేశారు. 44వ డివిజన్‌కు చెందిన విద్యార్థికి రూ.15 వేలు, 55వ డివిజన్‌కు చెందిన డయాలసిస్ పేషెంట్ మధుకు రూ.10 వేలు, 56వ డివిజన్‌కు చెందిన సర్దార్ ఖాన్‌కు రూ.25వేలు ,40వ డివిజన్‌లో సాయిబాబా మందిర అభివృద్ధికి రూ.50 వేలు, 53 డివిజన్‌లో చిరువ్యాపారికి టిఫిన్ బండి అందించారు. కార్పొరేటర్లు, కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, పార్టీ నాయకులు, ఫౌండేషన్ సభ్యులు రాఘవ నరసింహారావు, కొనకళ్ల విద్యాధరరావు పాల్గొన్నారు.

నేతల విగ్రహాల ఆవిష్కరణ

40వ డివిజన్‌లోని బ్యాంకు సెంటర్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద యరడ్ల ఆంజనేయ రెడ్డి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి. కేక్ కట్ చేశారు. పేదలకు చీరల పంపిణీ చేశారు. ఊర్మిళానగర్‌లోని చర్చ్ సెంటర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్సార్, జ్యోతిరావు పూలే విగ్రహాలను వెలంపల్లి, మేయర్ భాగ్యలక్ష్మి ఆవిష్కరించారు. అనంతరం పేదలకు చీరలు పంపిణీ చేశారు. కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


వైఎస్సార్, జ్యోతిరావు పూలే విగ్రహాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వెలంపల్లి, మేయర్ భాగ్యలక్ష్మి, కార్పొరేటర్లు

వించిపేట పరిధిలో..

వించిపేట(విజయవాడపశ్చిమ): 50వ డివిజన్ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బంకా విజయ ఆధ్వర్యంలో గొల్లపాలెంగట్టురోడ్డులో జయంతి వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెలంపల్లి పాల్గొని నివాళులర్పించారు. 200 మందికి దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. నాయకులు బంకా శివ, చాముండేశ్వరి, పీతా మోహనరావు పాల్గొన్నారు. నైజాంగేటు సెంటర్‌లోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఎన్టీఆర్ జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ షేక్ గౌస్‌మొహిద్దీన్ పాల్గొని నివాళులర్పించారు. పేదలకు పండ్లు, స్వీట్స్ పంపిణీ చేశారు. నాయకులు షేక్ బడే మియా, వడ్డాది సురేష్, బాజీ షాహిద్, ఇక్బాల్, సల్మా సుల్తానా, షేక్ నాగుల్‌మీరా పాల్గొన్నారు. 55వ డివిజన్‌లో మైనార్టీ నాయకులు షేక్ సలీం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో కార్పొరేటర్ శీరంశెట్టి పూర్ణచంద్రరావు పాల్గొని పండ్లు పంపిణీ చేశారు. నాయకులు పల్లె బాబు, డేవిడ్, మార్కు, వెంకటలక్ష్మి, దుర్గాభవాని, వాసా బాబు పాల్గొన్నారు.

పలు డివిజన్లలో..

పూర్ణానందంపేట(విజయవాడపశ్చిమ): పాత ఆర్ ఆర్‌పేటలో కార్పొరేటర్ యలకల చలపతిరావు ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు జరిగాయి. కేక్ కట్ చేసి పేదలకు పండ్లు పంపిణీ చేశారు. నాయకులు రబ్బానీ, వాసా బాబు, సుబ్రహ్మణ్యం, నాగూర్, గురునాయుడు, కరీమ్ పాల్గొన్నారు. 35వ డివిజన్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు పొలిమెట్ల శరత్‌బాబు పాల్గొని పేదలకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. నాయకులు ఏసు, బాజీ, దుర్గా, వెంకట్, భాను, రాజేష్ పాల్గొన్నారు.

భవానీపురంలో జయంతి వేడుకలు

భవానీపురం(విజయవాడపశ్చిమ): విద్యాధరపురం వంగవీటి మోహనరంగా జంక్షన్‌లో కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి, పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి మైలవరపు దుర్గారావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. వీరంకి సత్యనారాయణ, జీ రామదాసు, వీ శ్రీనివాస్, పెద్ది రాజారావు, వీ రవి కుమార్, ఏజీఎల్ నారాయణ, సీహెచ్ ప్రసాద్ పాల్గొన్నారు. కబేళా సెంటర్‌లోని కార్పొరేటర్ మైలవరపు మాధురీ లావణ్య కార్యాలయంలో ఆమె తండ్రి, డివిజన్ వైఎస్సార్ సీపీ బాధ్యుడు మైలవరపు కృష్ణ ఆధ్వర్యంలో చీరలు, పండ్లు పంపిణీ చేశారు. నాయకులు ముత్తా వాసు, బైపినేని కోటేశ్వరరావు, ముత్యాల రాంబాబు, బోర మల్లేశ్వరరెడ్డి, సుంకర నారాయణ, నల్లం వాసు, ఏలూరు వెంకన్న పాల్గొన్నారు. కార్పొరేటర్ గోదావరి గంగ, ఆమె భర్త గోదావరి బాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. డివిజన్ అధ్యక్షుడు, సింహాచలం దేవస్థానం ట్రస్టీ కూరాకుల నాగ, మద్దిరాల కమలాకర్, పెద పాములు, చిన్న పాములు, ఆర్ క్రాంతికుమార్, తాండ్ర ఇంద్ర కుమార్, దారా లాజర్, వై శ్రీనివాస్, టీ అశోక్, సాయి పాల్గొన్నారు.

వన్‌టౌన్ పరిధిలో..

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): ఏపీ స్టేట్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ షేక్ ఆసిఫ్ ఆధ్వర్యంలో వించిపేటలోని ఆయన కార్యాలయంలో వైఎస్సార్‌కు నివాళులర్పించారు. వైఎస్సార్, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఏపీ అభివృద్ధిలో తమదైన ముద్రను వేశారని కొనియాడారు. కార్పొరేటర్ మండేపూడి ఛటర్జీ, ఏపీ హిస్టరీ అకాడమీ డైరెక్టర్ వాజీద్‌ఖాన్, నాయకులు మొహమూద్, పైడాడ శ్రీనివాసరావు, దాడి జగన్, బత్తుల పాండు, నజీర్, అలీ, షబీర్, జిలానీ, గౌస్, హై, ఏసు పాల్గొన్నారు. కొత్తపేటలో కార్పొరేటర్ మరుపిళ్ల రాజేష్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి, పారిశుద్ధ్య కార్మికులకు రెయిన్ కోట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఇస్లాంపేటలో కార్పొరేటర్ మహాదేవు అప్పాజీరావు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. శ్రీశైలం దేవస్థానం సభ్యుడు గురుమహంతు మహేష్, కార్పొరేటర్ అప్పాజీరావు పారిశుద్ధ్య కార్మికులకు రెయిన్ కోటులను అందించారు. నాయకులు సోల్జర్, చాన్‌భాష, అలీ, సలీం, అన్వర్, ఖాజా, పడాల రాజేష్, కంచి బాబు, గ్రంధి మహేష్, మతీన్, జీవన్ పాల్గొన్నారు. పార్టీ సీనియర్ నేత దాడి జగన్ ఆధ్వర్యంలో పాత కింగ్‌హోటల్ సెంటర్‌లో నివాళులర్పించారు. పార్టీ బీసీ సెల్ నగర ప్రధాన కార్యదర్శి పైడాడ శ్రీను, నాయకులు పైడిపాటి మురళీ, దాడి దేవి, పేటేటి నాని, పైడిముక్కల చక్రవర్తి, ఏనుగుల రమేష్, సురేష్‌రెడ్డి, మెరుగు శ్రీనివాస్‌రెడ్డి, పైడిముక్కల సరళ పాల్గొన్నారు

48వ డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో....

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): కార్పొరేటర్ అత్తులూరి ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి. డివిజన్ ఇన్‌చార్జి అత్తులూరి పెద్దబాబు, డివిజన్ అధ్యక్షుడు పిళ్లా సూరిబాబు, నాయకులు అయితా కిశోర్, కోళ్ల రజనీ, శ్రీనివాసరావు, బాయన అమర్‌నాథ్, దుక్కా దుర్గారావు పాల్గొన్నారు.

చరిత్రలో నిలిచిపోయిన మహానేత వైఎస్సార్

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): చరిత్రలో నిలిచిపోయిన మహానేత వైఎస్సార్ అని పలువురు వక్తలు పేర్కొన్నారు. విజయవాడ పోలీస్ కంట్రోల్ రూమ్ వద్ద గల వైఎస్సార్ పార్క్‌లోని వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద ఆయన 74వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ, ఎమ్మెల్యేలు వెలంపల్లి శ్రీనివాసరావు, మల్లాది విష్ణు, తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ పాల్గొని మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ మాట్లాడుతూ.. విప్లవాత్మక పథకాలను అమలు చేసి పరిపాలనలో మనసున్న మారాజుగా గుర్తింపు పొందారన్నారు. వైఎస్సార్ రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా కొలువై ఉంటారని చెప్పారు. హోం మంత్రిగా మహిళకు అవకాశం కల్పించారన్నారు. సీఎం వైఎస్ జగన్ ఏకంగా దళిత మహిళను హోం శాఖ కేటాయించారన్నారు ఎమ్మెల్యే వెలంపల్లి మాట్లాడుతూ.. మహానేత వైఎస్సార్ విద్య, వైద్యానికి, వ్యవసాయానికి పెద్ద పీట వేశారన్నారు. ఎమ్మెల్యే విష్ణు మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్ర ప్రజల ఆరాధ్య దైవం వైఎస్సార్ అని పేర్కొన్నారు. వైఎస్సార్ జయంతిని నేడు రైతు దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ఆరోగ్య శ్రీ ప్రవేశపెట్టిన మహనీయుడని కొనియాడారు. పార్టీ నగర అధ్యక్షుడు బొప్పన భవకుమార్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు డైరెక్టర్లు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు విష్ణు, వెలంపల్లి, మేయర్ భాగ్యలక్ష్మి, వాసిరెడ్డి పద్మ, అవినాష్


నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ గోదావరి గంగ, బాబు


షేక్ ఆసిఫ్, కార్పొరేటర్ ఛటర్జీ ఆధ్వర్యంలో నివాళి


రెయిన్ కోట్లు, పండ్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ మరుపిళ్ల రాజేష్


వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ మహాదేవు అప్పాజీరావు


నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ ఆదిలక్ష్మి, నాయకులు

జక్కంపూడి కాలనీలో కార్డన్ సెర్చ్

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని జక్కంపూడి కాలనీలో శనివారం తెల్లవారు జామున పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. కార్డన్ సెర్చ్‌లో వెస్ట్ ఏసీపీ హనుమంతరావు పర్యవేక్షణలో కొత్తపేట సీఐ సుబ్రహ్మణ్యం, వన్‌టౌన్ సీఐ సురేష్‌రెడ్డి, భవానీపురం సీఐ సలామ్, సీసీఎస్ సీఐ రామ్‌కుమార్‌లతో పాటు టాస్క్‌ఫోర్స్, ఎస్ఈబీ పోలీసులు పాల్గొన్నారు. 200 మంది పోలీస్ సిబ్బందితో బ్లాక్ నంబర్ 177 నుంచి బ్లాక్ నంబర్ 206 వరకు ఉన్న 544 ఇళ్లలో తనిఖీలు చేపట్టారు. ఆయా ఫ్లాట్లలో నివాసం ఉండే వారి వివరాలతో పాటు ఆధార్ కార్డు, ఇతర గుర్తింపు కార్డులను తనిఖీ చేశారు. తనిఖీల సమయంలో తమ ఇంటి సమీపంలో నివసించే వారి వివరాలను నివాసితులను అడిగి తెలుసుకున్నారు. కాలనీలోకి కొత్తగా అద్దెకు వచ్చే వారి వివరాలను తెలుసుకోవడంతో పాటు అనుమానాస్పదంగా అనిపించినట్లయితే వారి గురించి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అనుమానితుల వేలిముద్రలను సేకరించారు. కాలనీలోని ఆయా బ్లాకుల ఎదుట పార్కింగ్ చేసి ఉన్న వాహనాల రికార్డులను సైతం తనిఖీ చేశారు. రికార్డులు లేని 5 ఆటోలతో పాటు 3 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఆటో యూనియన్ నాయకుడు గూడెల జనార్దనరావును పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో పాటు అతని వద్ద నుంచి 32 మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. కాలనీలో మద్యం, గంజాయి, గుట్కా, ఖైనీలను విక్రయిస్తే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని సీఐ సుబ్రహ్మణ్యం హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చర్యలు తప్పవన్నారు.


తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

దంత సమస్యలపై అవగాహన పెరగాలి



వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): దంత సమస్యలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ వై.భావన్‌చంద్ అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ ఈస్ట్ అధ్యక్షుడు బాయన బాబూజీ(బాబ్జీ) ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని చిట్టూరి హైస్కూల్‌లో విద్యార్థులకు దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని రోటరీ డిస్ట్రిక్ట్ కార్యదర్శి మాలపాక భాస్కరరావు, అసిస్టెంట్ గవర్నర్ పిళ్లా మోహనరావు శిబిరాన్ని ప్రారంభించారు. క్లబ్ కార్యదర్శి గుండారపు శ్రీనివాసరావు, గణేష సుబ్బారావు, గుత్తా శ్రీరామ్, కె.రవికుమార్, నంగినేని శ్రీనివాసరావు, సంస్థ కరస్పాండెంట్ ఆనందరామ సుధాకర్ పాల్గొన్నారు. డాక్టర్ కె.లక్ష్మీ సమీర తదితరులు వైద్య సేవలందించారు.

జాతీయ సాంఘిక నాటికల పోటీలు ప్రారంభం

విజయవాడకల్చరల్: డాక్టర్ వైఎస్సార్ కళా పరిషత్, పొలపర్తి మల్లికార్జునరావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ప్రదర్శించే జాతీయ సాంఘిక నాటికల పోటీలు శనివారం మొగల్రాజపురంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో ప్రారంభమయ్యాయి. దేవుడు కనిపించాడు, గులాబీరేకులు, అమ్మకు ఆఖరిలేఖ నాటికలను ప్రదర్శించారు. నాటికల పోటీలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక నాటక పరిషత్ వ్యవస్థాపకుడు బుద్ధాల వెంకటరామారావు ప్రారంభించారు. ఆంధ్రా ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షుడు డోగిపర్తి శంకర్రావు మాట్లాడుతూ తెలుగు నాటక రంగానికి పూర్వవైభవం తీసుకురావాలని సూచించారు. పొలపల మల్లికార్జునరావు మెమోరియల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి అమృత వర్షిణి సంస్థ లక్ష్యాలను వివరించారు. గుడివాడ లహరి, కొప్పుల అశోక్ ఆనంద్ నిర్వహించారు. నాటక రంగానికి చెందిన పాలుదాసు రంగనాయకులు వాసు, రౌతు తదితరులు పాల్గొన్నారు. యువ కళాకారిణి జాహ్నవిని నిర్వాహకులు సత్కరించారు. గుంటుపల్లి మధురిమ చేసిన కూచిపూడి నృత్యం ఆకట్టుకుంది.


నాటిక పోటీలను ప్రారంభిస్తున్న వెంకట రామారావు తదితరులు

మాతా శిశు సంరక్షణకు పటిష్ట చర్యలు

లబ్బీపేట(విజయవాడతూర్పు): జిల్లాలో మాతా శిశు సంరక్షణకు పటిష్టవంతమైన చర్యలు తీసుకున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మాచర్ల సుహాసిని అన్నారు. కుటుంబ డాక్టర్ కార్యక్రమంతో వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. జిల్లాలోని ఇబ్రహీంపట్నం పీహెచ్‌సీ పరిధిలోని కేతనకొండ వైఎస్సార్ హెల్త్ క్లినిక్, కంచికచర్ల 2 విలేజ్ హెల్త్ క్లినిక్‌ను శనివారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ నిర్వహిస్తున్న కుటుంబ డాక్టర్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుహాసిని మాట్లాడుతూ గర్భిణుల ఆరోగ్యం, పోషకాహారం, రక్తహీనతను అధిగమించడం వంటి అంశాలపై దృష్టి సారించాలని, ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయాలని వైద్యులు, వైద్య సిబ్బందికి సూచించారు. నోడల్ అధికారి డాక్టర్ మోతీబాబు పాల్గొన్నారు.



ఉమ్మడి పౌరస్మృతి ప్రయత్నాలు అభ్యంతరకరం

కృష్ణలంక(విజయవాడతూర్పు): స్వేచ్ఛా, సమానత్వం, సోదర భావాలను క్రూరంగా అణచివేస్తున్న బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి పౌరస్మృతిని తేవడానికి చేస్తున్న ప్రయత్నాలు అభ్యంతరకరమని పలువురు వక్తలు పేర్కొన్నారు. విజయవాడ గవర్నర్‌పేటలోని బాలోత్సవ్ భవన్‌లో భారత్ బచావో, ముస్లిం ఆలోచనాపరుల వేదిక, ముస్లిం అడ్వకేట్స్ అసోసియేషన్ తదితర సంస్థలు ఉమ్మడి పౌరస్మృతి అమలు ప్రయత్నానికి వ్యతిరేకంగా శనివారం సభ నిర్వహించాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న ముస్లిం అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, అడ్వకేట్ జవహర్ అలీ మాట్లాడుతూ.. ప్రజల దృష్టిని మళ్లించడానికి కేంద్ర ప్రభుత్వం మత రాజకీయాలకు పాల్పడుతుందన్నారు. ప్రొఫెసర్ అంజిరెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి పౌరస్మృతిని రూపొందించాలన్నారు. సీనియర్ పాత్రికేయుడు డానీ, చిగురుపాటి భాస్కరరరావు, డాక్టర్ రెహమాన్, అక్కినేని వనజ, డి.ప్రభాకర్ పాల్గొన్నారు.

సారె సమర్పించిన దేవస్థాన ఇంజినీరింగ్ విభాగం సిబ్బంది

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థాన ఇంజినీరింగ్ విభాగం అధికారులు, సిబ్బంది శనివారం అమ్మవారికి సారెను సమర్పించింది. బ్రాహ్మణవీధిలోని జమ్మిదొడ్డి వద్ద అమ్మవారి విగ్రహానికి పూజా కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం ఊరేగింపుగా దుర్గగుడికి బయలుదేరారు. జమ్మిచెట్టు వద్ద ఆలయ ఈవో భ్రమరాంబ, ఈఈలు కోటేశ్వరరావు, ఎల్. రమా దంపతులు, ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు. ఆలయ ఈవో భ్రమరాంబకు పట్టు చీరను, పూజా సామగ్రిని సమర్పించారు. మహామండపం ఆరో అంతస్తులో సారెను సమర్పించారు. దుర్గగుడి డీఈలు, ఏఈలు, ఇంజినీరింగ్ సిబ్బంది కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.


పూజలు చేస్తున్న అర్చకులు, అధికారులు

సామాజిక అంశాల సమాహారం చంద్రశేఖరరావు సాహిత్యం

విజయవాడకల్చరల్: డాక్టర్ వి.చంద్రశేఖరరావు సాహిత్యం సామాజిక అంశాల సమాహారమని అభ్యుదయ రచయితల సంఘం జాతీయ కార్యదర్శి పెనుగొండ లక్ష్మీనారాయణ అన్నారు. డాక్టర్ వి.చంద్రశేఖరరావు సాహితీ కుటుంబం ఆధ్వర్యంలో మొగల్రాజపురంలోని శిఖరా స్కూల్‌లో చంద్రశేఖరరావు రచించిన ఆకుపచ్చని దేశం నల్లమిరయం చెట్టు నవల ఆవిష్కణ సభను నిర్వహించారు. భాషా పరిశోధకుడు డాక్టర్ పాపినేని శివశంకర్ గ్రంథాన్ని ఆవిష్కరించారు. డాక్టర్ చంద్రశేఖర్ సాహిత్య జీవితం అంశంగా ప్రసంగించారు. విద్యావేత్త బండ్ల మాధవరావు సాహితీవేత్తలు వాడ్రేవు వీరలక్ష్మీదేవి, మంజులూరి కృష్ణకుమారి, కాట్రగడ్డ దాయానంద్ ప్రసంగించారు. తొలి ప్రతిని చంద్రశేఖరరావు సహచరి డాక్టర్ ప్రసూనకు అందజేశారు.


గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న సాహితీవేత్తలు డాక్టర్ పాపినేని శివశంకర్, లక్ష్మీనారాయణ తదితరులు